అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
గురువారం 14, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :239 | పేజీలు :05

దోషులను వదిలిపెట్టొద్దు

ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే నాయిని

03

నాసిరకం భోజనం పెడితే జైలుకే..

- హాస్టళ్లు, గురుకులాల్లో సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలి
- ఎక్కడైనా దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో వడ్డిస్తే ఊరుకోం..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

05

సారొస్తున్నారు



ఓరుగల్లుకు ఇక వరాలే !

- చారిత్రక నగరంపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్
- వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఇటీవల హైదరాబాద్‌లో మంత్రుల కీలక భేటీ..
- ఓఆర్ఆర్, ఐఆర్ఆర్ భూసేకరణపై చర్చలు
- ఈనెల 19న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు
- నగర అభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్ష
- సెకండ్ క్యాపిటల్ దిశగా ప్రభుత్వం అడుగులు..?

02

చారిత్రక ఓరుగల్లు నగరంపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్, హన్మకొండ జిల్లాలను అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తోంది. మాస్టర్ ప్లాన్- 2050, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్డు, భద్రకాళీ ఆలయ మాఢ వీధుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. వరంగల్‌ను రెండో రాజధానిగా ప్రకటిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఇటీవల నగర పర్యటనలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలు సెకండ్ క్యాపిటల్‌కు బలం చేకూర్చుతున్నాయి. దీనికి కొనసాగింపుగా గతనెల హైదరాబాద్‌లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధిపై మంత్రులు కీలక భేటీ నిర్వహించారు. ఈక్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 19న హన్మకొండ, వరంగల్ జిల్లాల పర్యటనకు రానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు జిల్లాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనునున్నారు. నగర అభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నారు. సీఎం టూర్ ఖరారవడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

– అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

పదో తరగతిలోనే అడవి బాట..

- 30 ఏళ్లుగా విప్లవోద్యమంలోనే..
- మావోయిస్టు పార్టీలో కీలక బాధ్యతలు
- పోలీసుల ఎదుట లొంగిపోయిన కోడి మంజుల
- రూ. 20 లక్షల రివార్డు చెక్కును అందజేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

02

మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కోడి మంజుల (46) ఆలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన మంజుల ఆలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్‌వార్ దళానికి సానుభూతిపరుడిగా పని చేశారు. అన్నయ్య కోడి కుమారస్వామి అలియాస్ ఆనంద్ దగ్గరి బంధువు వెంకన్న ఆలియాస్ గోపన్న నర్సంపేట దళ కమాండర్‌గా పనిచేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్‌వార్ గ్రూప్ సిద్ధాంతాలకు ప్రభావితమైన మంజుల పదో తరగతిలోనే చదువును మధ్యలోనే నిలిపివేసి 1994లో పీపుల్స్‌వార్ పార్టీలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళింది. 1999లో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్‌ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టగా మంజుల భర్త సురేందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఎదుట లొంగిపోయాడు. - అక్షరదర్బార్, హన్మకొండ

ఓవర్‌లోడ్‌లో జెన్కో పాత్ర..!!

- ఓవర్ లోడ్ మనీలో జెన్కో ప్రభుత్వ అధికారులకు వాటా
- సిండికేటు దందాగా జరిగిన వైనం
- తాడిచర్ల లో ఏళ్లుగా పాతుకుపోయిన జెన్కో ప్రభుత్వ అధికారులు
- ప్రస్తుతం పాసింగ్‌తో నడుస్తున్న బొగ్గు లారీలు

05

చర్యలుంటాయా?



- హన్మకొండ బాల రక్షాభవన్‌లో మహిళా ఉద్యోగికి లైంగిక వేధింపులు
- అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు
- విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు
- అక్షరదర్బార్ కథనంతో స్పందించిన ఉన్నతాధికారులు..
- బీఆర్సీలో ఘటనపై విచారణ..

05

లగచర్ల ఘటన గులాబీ గుండాల కుట్రే..

అధికారుల మీద దాడి ఉపేక్షించం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

03

తిరుగుబాటు మొదలైంది

- నరేందర్‌రెడ్డి అరెస్ట్ కుట్రపూరితం
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- పట్నం నరేందర్‌రెడ్డికి చర్లపల్లి జైలులో పరామర్శ

03

గురువారం
14.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సారొస్తున్నారు

- ఓరుగల్లుకు ఇక వరాలే !
- చారిత్రక నగరంపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్
- వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఇటీవల హైదరాబాద్‌లో మంత్రుల కీలక భేటీ..
- ఓఆర్ఆర్, ఐఆర్ఆర్ భూసేకరణపై చర్చలు
- ఈనెల 19న జిల్లాలో సీఎం పర్యటన
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు
- నగర అభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్ష
- సెకండ్ క్యాపిటల్ దిశగా ప్రభుత్వం అడుగులు..?

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

చారిత్రక ఓరుగల్లు నగరంపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్, హన్మకొండ జిల్లాలను అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తోంది. మాస్టర్ ప్లాన్- 2050, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్డు, భద్రకాళీ ఆలయ మాఢ వీధుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. వరంగల్‌ను రెండో రాజధానిగా ప్రకటిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఇటీవల నగర పర్యటనలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలు సెకండ్ క్యాపిటల్‌కు బలం చేకూర్చుతున్నాయి. దీనికి కొనసాగింపుగా గతనెల హైదరాబాద్‌లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధిపై మంత్రులు కీలక భేటీ నిర్వహించారు. ఈక్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 19న హన్మకొండ, వరంగల్ జిల్లాల పర్యటనకు రానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు జిల్లాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనునున్నారు. నగర అభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నారు. సీఎం టూర్ ఖరారవడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

హైదరాబాద్ కు ధీటుగా వరంగల్..

వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల నగర పర్యటనలో స్పష్టంచేశారు. గత నెలలో భద్రకాళీ ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన నగర అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌కు దీటుగా నగరాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి గత జూన్‌లో వరంగల్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డుకు అవసరమైన భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంపై కూడా అధికారులతో చర్చించారు. అంతేగాక ఇరవై రోజులకు ఒకసారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జిల్లా అధికారులతో సమావేశం కావాలని సీఎం ఆదేశించారు. ఇందుకు తగ్గట్లుగానే వరంగల్, హనుమకొండ జిల్లాల అభివృద్ధిపై మంత్రులు ఇటీవల హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. మామునూరు విమానాశ్రయంతోపాటు వరంగల్ ఓఆర్ఆర్, ఐఆర్ఆర్‌లకు సంబంధించి భూసేకరణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

19న రేవంత్ రెడ్డి రాక..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 19న వరంగల్ నగర పర్యటనకు వస్తున్నట్లు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి బుధవారంరాత్రి తెలిపారు. బాలసముద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రంతోపాటు నయింనగర్‌లో వంతెన ప్రారంభించనున్నారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నగర అభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో నాటి నుంచి ఉమ్మడి జిల్లాలో చేపట్టిన అభివృద్ధిపై సమీక్ష చేపట్టనున్నారు. అంతేగాక మామనూరులో విమానాశ్రయం స్థలాన్ని సీఎం పరిశీలించనున్నారు. హైదరాబాద్‌కు దీటుగా చారిత్రక నగరాభివృద్ధి ఇతర జిల్లాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. అంతేగాక కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌తో భూములు కోల్పోయిన రైతులందరికీ ఒకేచోట నివేశన స్థలాలు ఇవ్వాలని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా టీఎస్ ఐఐసీ అధికారులు పార్క్‌లో ఓ చోట లేఅవుట్ చేసి టౌన్‌షిప్ మాదిరిగా అభివృద్ధి చేశారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం పనులు కొనసాగుతున్నాయి. సీఎం పర్యటన సందర్భంగా నిర్వాసితులందరికీ ఇళ్ల పట్టాలు అందజేసే అవకాశం ఉంది.

నినాదాలు చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ఖబడ్దార్..

- కులగణన వ్యతిరేకిస్తే పుట్టగతులుండవ్
- బీజేపీకి బీసీ సమాజంపై చిత్తశుద్ధి లేదు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

అక్షరదర్బార్, హన్మకొండ: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన కులగణనకు వ్యతిరేకంగా బీజేపీ పార్టీ కుట్రలు చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మండి పడ్డారు. తాను చేపట్టిన కుల గణన చైతన్య యాత్రలో భాగంగా గురువారం కాజీపేట ఫాతిమా జంక్షన్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కులగణన వ్యతిరేకిస్తున్న పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. బీజేపీ పార్టీకి బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సంక్షేమ పథకాలకు, సమగ్ర కులగణనకు ఎలాంటి సంబంధంలేదని, ప్రజలు భయం దోళనలు వీడాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో రాష్ట్రంలో సమగ్ర కులగణన జరుగుతుందని దీనివల్ల ఎవరికి నష్టం వాటిల్లబోదని స్పష్టంచేశారు. కులగనన సేకరణకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కులగణనపై అగ్రకులనేతలు కుట్రలు చేస్తున్నారని బీసీ సమాజం కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపినిచ్చారు. జాతీయ అధికార ప్రతినిధి తీగల ప్రదీప్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు రవి కృష్ణ గౌడ్, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలోనే అడవి బాట..

- 30 ఏళ్లుగా విప్లవోద్యమంలోనే..
- మావోయిస్టు పార్టీలో కీలక బాధ్యతలు
- పోలీసుల ఎదుట లొంగిపోయిన కోడి మంజుల
- రూ. 20 లక్షల రివార్డు చెక్కును అందజేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

రూ. 20 లక్షల రివార్డు చెక్కును అందజేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కోడి మంజుల (46) ఆలియాస్ నిర్మల వరంగల్ పోలిస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన మంజుల ఆలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్‌వార్ దళానికి సానుభూతిపరుడిగా పని చేశారు. అన్నయ్య కోడి కుమారస్వామి ఆలియస్ ఆనంద్ దగ్గరి బంధువు వెంకన్న ఆలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్‌గా పనిచేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్‌వార్ గ్రూప్ సిద్ధాంతాలకు ప్రభావితమైన మంజుల పదో తరగతిలోనే చదువును మధ్యలోనే నిలిపివేసి 1994లో పీపుల్స్‌వార్ పార్టీలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళింది. 1999లో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్‌ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టగా మంజుల భర్త సురేందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఏదుట లొంగిపోయాడు.

అంచెలంచెలుగా..

మంజుల మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ సారథ్యంలో ప్రెస్ టీం ప్రొటెక్షన్ ప్లాటూన్‌లో, మహదేవపూర్ డిప్యూటీ దళ కమాండర్‌గా పనిచేశారు. వైద్య చికిత్స కొసం మరో దళ సభ్యురాలితో కలిసి భూపాలపల్లి ప్రాంతానికి వచ్చిన మంజులను 2002లో పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించారు. 2004లో జైలు నుండి విడుదలైన మరోమారు తిరిగి ఆజ్ఞాతంలోకి వెళ్ళింది. మహదేవపూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహదేవపూర్, చేర్యాల, మహరాష్ట్ర సిరోంచ డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది. తర్వాత 2007లో మణుగూరు దళ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఏరియా కార్యదర్శిగా, దర్బా డివిజనల్ కమిటీ మెంబర్‌గా, బస్తర్ డివిజనల్ కమిటీ, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా మంజుల బాధ్యతలు చేపట్టింది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో పార్టీ పాల్పడిన నేరాల్లో మంజుల నిందితురాలిగా ఉన్నారు. 2013లో దర్బా డివిజన్ పరిధిలో 27 మంది పోలీసులను హత్య చేసిన సంఘటనతోపాటు, చిట్యాల నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో మంజుల నిందితురాలు. 2021లో కొవిడ్‌తోపాటు, ఆరోగ్య సమస్యల కారణంగా మంజుల లొంగిపోయారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 20 లక్షల రివార్డు చెక్కును సీపీ మంజులకు అందజేశారు.

దోషులను వదిలిపెట్టొద్దు

- **ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే నాయిని

అక్షరదర్బార్, హన్మకొండ: చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే దోషులు ఎంతటి వారైనా పార్టీలకు అతీతంగా శిక్షించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత సముదాయ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసనకు సంఘీభావం తెలియజేశారు. ఇటీవల కొడంగల్ లో జిల్లా అధికారిపై జరిగిన ఘటనను ఎమ్మెల్యే నాయిని తీవ్రంగా ఖండించారు. గతంలో 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినపుడు అందరూ సహకరించామని, కుల గణన సర్వేకు అధికారులపై దాడి చేయాలని ప్రజల్ని రెచ్చగొట్టడం సరికాదని అన్నారు. ముఖ్యంగా హనుమకొండ జిల్లాలో విధులు నిర్వార్థించే ఏ స్థాయి అధికారి పై అయినా ఇలాంటి చర్యలకు పాల్పడితే ఏ పార్టీ వారైనా శిక్షించడానికి వెనుకనుడు వేయబోమని ఎమ్మెల్యే నాయిని హెచ్చరించారు. జాక్ చైర్మన్ ఆకుల రాజేందర్, జగన్మోహన్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, సర్వర్ హుస్సేన్, దాస్యనాయక్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ గా వీర బ్రహ్మాచారి

కలెక్టర్ కు పూల మొక్కను అందజేసిన అదనపు కలెక్టర్

అక్షర దర్బార్,మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా నూతన ఆధనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు.గతంలో అయిన జయశంకర్ భూపాలపల్లి, మెదక్, సూర్యాపేట, రెవిన్యూ డివిజన్ అధికారిగా నల్గొండ జడ్పీ సీఈఓ గా పనిచేశారు.

నీట్ కటాఫ్ స్కోర్ తగ్గింపు

మరోసారి ప్రవేశ ప్రకటన విడుదల చేసిన కాళోజీ హెల్త్ వర్సిటీ

అక్షరదర్బార్, హన్మకొండ: ఆయూష్ యూజీ, పీజీ సీట్ల ఖాళీల భర్తీకి కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐఏపీజీఈటీ-2024, యూజీ 'నీట్' 2024 ఆయూష్ కటాఫ్ స్కోర్ ను 15శాతం తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఆయూష్ యూజీ, పీజీ క్వాలిఫయింగ్ కటాఫ్ జనరల్ కేటగిరీ 35వ పర్సెంటైల్, దివ్యాంగులు (జనరల్)కు 30, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వుడ్ కేటగిరీలకు 25 పర్సెంటైల్‌గ నిర్ణయించారు. కటాఫ్ మార్కులు తగ్గడంతో అర్హత సాధించిన అభ్యర్థులు పీజీ ఆయుర్వేదం, హోమియో, యునానీ కోర్సుల్లో కన్వీనర్, ఆల్ ఇండియా కోటాలకు, అదే విధంగా బీహెచ్ఎంఎస్, బీఏఎంఎస్, బీఎన్‌వైఎస్, బీయూఎంఎస్ కన్వీనర్ కోటా అలాగే బీహెచ్ఎంఎస్ యాజమాన్య కోటాలలో దరఖాస్తు చేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తూ కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం మరోసారి ప్రవేశ ప్రకటనలను జారీ చేసింది. ఆసక్తి గల అభ్యర్థులు కన్వీనర్, యాజమాన్య కోటాలకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈనెల 16 నుంచి 19 వరకు, యూజీ ఆయూష్ సీట్లకు 15 నుంచి 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు www.knruhs.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

పకడ్బందీగా గ్రూప్-3 పరీక్షలు

- **జిల్లాలో 33,456 మంది అభ్యర్థులు.. 83 కేంద్రాలు**
- **హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**

అక్షరదర్బార్, హన్మకొండ: టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులతో గ్రూప్ -3 పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. ఈనెల 17, 18 తేదీల్లో రెండు సెషన్స్‌లో పరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుండి (పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్1, సాయంత్రం 3 నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 (పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందన్నారు. అభ్యర్థులు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. హనుమకొండ జిల్లాలో 33,456 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 83 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఆర్టీసీ ఆర్ఎం. ధరమ్ సింగ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుగుబాటు మొదలైంది

- **నరేందర్‌రెడ్డి అరెస్ట్ కుట్రపూరితం**
- **సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**
- **పట్నం నరేందర్‌రెడ్డికి చర్లపల్లి జైలులో పరామర్శ**

అక్షరదర్బార్, హైదరాబాద్: లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజా పాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అని హరీష్‌రావు అన్నారు.

లగచర్ల ఘటనలో గులాబీ గూండాల కుట్ర..

- **అధికారుల మీద దాడి ఉపేక్షించం**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

అక్షరదర్బార్, హైదరాబాద్: రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని, వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్దతి కాదన్నారు. లగచర్ల సంఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే.. రేపు రాజకీయ నాయకులకో, ప్రజలకో జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. జిల్లాకు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా ఉన్నకలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని అన్నారు. అధికారుల మీద దాడి అనేది మన మీద మనం దాడి చేసుకున్నట్లేనన్నారు. రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని.. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని, అలాంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని పొంగులేటి అన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ లో నిర్వహించిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పాటు అందిస్తానని అన్నారు. హాస్టల్ లో నెలకొన్న సమస్యలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ ప్రిన్సిపాల్ రజనీ దేవి వైస్ ప్రిన్సిపాల్ సుమలత, జరీనా జబీర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ చిందం రవి మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి వరదరాజులు కట్టయ్య హైదరాబాద్ గజ్జి ఐలయ్య చిట్టి రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మాట్లాడుతున్న గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

'స్థానిక' పోరుకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి : స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలో నిర్వహించిన బీజేపీ మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 75% బూత్ లలో కనీసం ఒక్కో బూత్ లో 100 మందికి సాధారణ సభ్యత్వాలు చేపించి జరుగబోయే పార్టీ సంస్థాగత ఎన్నికలకు మండలాన్ని అర్హత సాధించే విధంగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో దుగ్గొండి మండల ఎన్నికల ఇన్చార్జి గడ్డం ఆంజనేయులు, నర్సంపేట కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శులు చెల్పూరీ రాజు, మొకిడ ప్రభాకర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, మండల నాయకులు ఎడ్ల శశిధర్ రెడ్డి, ఏరుకొండ కర్ణాకర్, అన్న లింగన్న , శ్రీనివాస్, చిరంజీవి, రమేష్ పాల్గొన్నారు.

జాతర షురూ..

వైభవంగా బుగులోని వెంకన్న రథోత్సవం

కన్నుల పండువగా స్వామివారి కళ్యాణం

అక్షర దర్బార్,రేగొండ: శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు తిరుమలగిరి గ్రామంలోని అర్చకులు కురుమాచలం వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నుండి సతీ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన రథ యాత్ర పై గ్రామ వీధుల గుండా భక్తి పాటలతో డప్పు వాయిద్యాల నడుము తీసుకువెళ్లారు. మహిళలంతా మంగళ హారతులతో స్వాగతం పలకగా భక్తులు గోవింద నామ స్మరణలతో రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. అనంతరం స్వామివారి రథాన్ని బుగులోని కొండ దగ్గరికి తీసుకువెళ్లారు.తదనంతరం బుగులోని కొండ దగ్గర సాయంత్రం 6 గంటలకు స్వామివారికి సతీసమేతంగా పద్మావతి,అలివేలు మంగలతో వెంకటేశ్వర స్వామి వారికి కల్యాణాన్ని అర్చకుల వేదమంత్రాల నడుమ కన్నుల పండుగగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్,జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి,తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,కాంగ్రెస్ నాయకులు గంగుల రమణారెడ్డి ,కట్ల మధుసూదన్ రెడ్డి,పల్నాటి శ్రీను పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

బాధ్యతలు చేపట్టిన మండల

వ్యవసాయ అధికారి శ్రీజ

అక్షర దర్బార్ మల్హర్ : మండల నూతన వ్యవసాయ అధికారిగా శ్రీజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెను మండల ఫర్టిలైజర్స్, డీలర్స్ సన్మానించారు. ప్రస్తుతం పని చేసిన ఏవో అత్తె సుధాకర్ మంచిర్యాల జిల్లా భీమారం డిప్యూటేషన్ పై వెళ్లగా ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఏవో శ్రీజ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ పరంగా అందవలసిన అన్ని సేవలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల డీలర్స్ బుర్ర సుధాకర్, తాళ్ల రాజేందర్, అల్లాడు సురేష్, బొమ్మ రమేష్ రెడ్డి, మల్క రాజేశ్వరరావు, అవిరినేని రఘుపతిరావు, దర్ని రాజేందర్, దుదిల్ల సత్యం, నల్లాల శ్రీనివాస్, బత్తుల తిరుపతి పాల్గొన్నారు.

నూతన వధూవరులకు దొంతి ఆశీర్వాదం

అక్షర దర్బార్, నెక్కొండ : మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దూదిపాల రామచందర్ కుమార్తె శిరీష-తిరుపతేష్ వివాహానికి ఎమ్మెల్యే దొంతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ముదిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే దొంతి

ఉపాధ్యాయ జేఏసీ నిరసన

అక్షర దర్బార్,మహదేవపూర్ : వికారాబాద్ కలెక్టర్, రెవెన్యూ సిబ్బందిపై దాడులను నిరసిస్తూ మహాదేవపూర్ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ జేఏసీ నాయకుడు బొమ్మన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అధికారులపై దాడుల చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరువృతం కాకుండా ఉద్యోగులందరూ పోరాడాలని ఆయన అన్నారు.

60 ఫీట్లకు తగ్గించాలి : సీపీఐ

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం అంబేద్కర్ సెంటర్ నుండి విలేజ్ దర్గా వరకు నూతనంగా సెంట్రల్ లైటింగ్ నిర్మిస్తున్న నేపథ్యంలో విస్తరిస్తున్న వంద ఫీట్ల రోడ్డు వెడల్పు కారణంగా చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోతారని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (ధర్మన్న భవన్) కార్యాలయంలో సీపీఐ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసముద్రం మండల కేంద్రంలో ప్రధాన రహదారిని విస్తరించడం వల్ల చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదముందని, ప్రభుత్వం పునరాలోచించి 100 ఫీట్ల రోడ్డును 60 ఫీట్ల రోడ్డుకు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసరి లింగస్వామి,మడత నారాయణ,ఎస్కే ఇమామ్ పాల్గొన్నారు...

కలెక్టర్ పై దాడికి బీఆర్ఎస్ కుట్ర

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నెహ్రూకు ఘన నివాళి..

అక్షర దర్బార్, పరకాల : లగచర్లలో ఐఏఎస్ అధికారిపై దాడి బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. నడికూడ మండల కేంద్రంతో పాటు నార్లాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లగచర్లలో కలెక్టర్ అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అనంతరం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని నెహ్రూ 135వ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతితో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పర్ణం మల్లారెడ్డి పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలం మాందారి పేట గ్రామానికి చెందిన చందనాల సుధాకర్ అనారోగ్యంతో మృతిచెందగా అతని కుమారుడు చందనాల బుచ్చిబాబుతో చదువుకున్న టెన్త్ బ్యాచ్ మిత్రులు రూ.పదివేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కోట కిషన్, గోరంట్ల శ్రావణ్, కార్తీక్ ,బుచ్చిబాబు, రాజు, రంగుమోహన్, బాసాని రమేష్, సునీల్, రాజేందర్ ,పులి చేరు నరేందర్, తిరుపతి పాల్గొన్నారు.

మావోల కదలికలపై నిఘా

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్,మహాదేవపూర్: మావోల కదలికలపై గట్టి నిగా ఉంచాలని భూపాల్ పల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు పోలీస్ సిబ్బంది పనితీరు నేరాల నియంత్రణ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ మహారాష్ట్ర పరిస ప్రాంతం కావడంతో మావోయిస్టుల కదలికల పై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు పోలీసులు క్రమశిక్షణతో మెలగాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజల భద్రతకై పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదులు అందగానే విచారణ చేపట్టి న్యాయం చేకూర్చాలని వివరించారు. అనంతరం అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు, ఎస్సై పవన్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓవర్ లోడ్‌లో జెన్ కో పాత్ర..!

- ఓవర్ లోడ్ మనీలో జెన్ కో ప్రభుత్వ అధికారులకు వాటా
- సిండికేటు దందాగా జరిగిన వైనం
- తాడిచర్ల లో ఏళ్లుగా పాతుకుపోయిన జెన్ కో ప్రభుత్వ అధికారులు
- ప్రస్తుతం పాసింగ్ తో నడుస్తున్న బొగ్గు లారీలు

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్ట్లో సదరు ప్రైవేట్ కంపెనీ ,జెన్కో ప్రభుత్వ అధికారులు,కాంట్రాక్ట రంతా ఏకమయ్యారు.ఇన్నాళ్లు వారు నడిపించిందే వేదంగా అక్రమ బొగ్గు ఓవర్ లోడ్ దందాలో తపరో పాత్రలు పోషించారు.వాళ్లంతా కలిసి నల్లబంగారాన్ని అక్రమ రీతిలో తరలించుకుపోతూ కోట్లు గడించుకు న్నారు.మమ్మల్నీ ఎవరేం చేయలేరనే ధన బలంతో విర్రవీగుతూ ముందుకుసాగారు.కొందరు జెన్కో ప్రభుత్వ అధికారులంతా ప్రైవేట్ కంపెనీ ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడ్డారని స్పష్టమవుతున్నది.ఇదంతా ఓపెన్ సీక్రెటే అయినా ప్రశ్నించే వాళ్లందరూ ధన దాహం తీర్చుకుని కడుపు నింపుకుంటున్నట్లు సమాచారం.

ఓవర్ లోడ్ కు చనువిచ్చింది.. జెన్కో అధికారులే

తాడిచర్ల ఓపెన్ కాస్ట్ మొదలైనప్పటి నుండీ జెన్కో అధి కారులదే కీలక పాత్ర వహిస్తున్నారు.బొగ్గు ని వెలికితీ యడం నుండి మొదలుకుని తరలించే వరకు జెన్కో లోని డీఈ,ఏఈ స్థాయి అధికారులే ఇందులో ముఖ్య భూమిక పోషిస్తుంటారు.అయితే గత కొన్నేళ్లుగా బొగ్గుని ఓవర్ లోడ్ ను అధికారికంగా తరలించ డంలో జెన్కో అధికారుల ప్రమేయం ఉందనేది ఓపెన్ సీక్రెట్.బొగ్గుని టెస్ట్ చేయడం నుండి మొదలుకుని బొగ్గుని వేబ్రిడ్జి కాంటా తూకం వేయడం వరకు జెన్కో ప్రభుత్వ రంగ అధికారుల పర్యవేక్షణలో జరుగు తుంది.అలాంటి అధికారుల సమక్షంలోనే ఇన్నాళ్లుగా బొగ్గు ఓవర్ లోడ్ తతంగం జరగ్గా వారంతా మౌనంగా ఉన్న తీరు పట్ల అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.ఈ లెక్క ప్రకారం అక్కడ విధులు నిర్వర్తి స్తున్న అధికారుల వాటా ఎంతుంటుందోనంటూ పలువురు పలు రకాలుగా మాట్లాడుకుంటున్నారు.

పాసింగుతో నడుస్తున్న బొగ్గు లారీలు

గత కొన్ని రోజులుగా తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు ఓవర్ లోడ్ బాగోతాన్ని అక్షర దర్బార్ ఎక్స్ క్లూజివ్ గా కథనాలు ఇస్తున్న విషయం అందరికీ విధితమే.ఈ క్రమంలో స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ వర్మ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి బొగ్గు ఓవర్ లోడ్ పై క్లాస్ తీసుకున్నారు.రేపటి నుండి ఎట్టిపరిస్థితుల్లో ఓవర్ లోడ్ లారీలు రోడ్డు మీదకి వచ్చేది లేదని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.దీంతో అప్రమత్తమైన సంబంధిత శాఖల అధికారులు బొగ్గు లారీలు ప్రస్తుత మైతే పాసింగ్ లోడ్ తోనే నడిపిస్తున్నారు.కాగా పాసింగ్ లోడ్ ను కొన్ని రోజులు మెయింటేన్ చేస్తారని ఆ తర్వాత అంతా మామూళ్లేనంటూ అందరూ చర్చించుకుంటున్నారు.

నాసిరకం భోజనం పెడితే జైలుకే..

- హాస్టళ్లు, గురుకులాల్లో సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలి
- ఎక్కడైనా దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో వడ్డిస్తే ఊరుకోం..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

అక్షరదర్బార్, హైదరాబాద్ : హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో ఇటీవల జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఇటీవల తరుచూ వార్తల్లో చూస్తున్నా.. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పరుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుంచి హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ చానల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం.. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

మార్చిలో అందుబాటులోకి కాజీపేట బ్రిడ్జి

పనులను పరిశీంచిన ఎంపీ, ఎమ్మెల్యే..

అక్షరదర్బార్, కాజీపేట : వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో త్వరలోనే నగర రూపురే ఖలు మారనున్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జి నిర్మాణం పరి శీలించారు. అనంతరం అధికారులతో కలిసి స్లాబ్ నమూనా, రైల్వేట్రాక్ పై నిర్మించే పనులను మ్యాపింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల కళగా ఉన్న కాజీపేట బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని, మార్చి నెలలో అందుబా టులో వస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి కృషితో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. వారం రోజుల్లో పూర్తి మెటీరియల్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

పనులను పరిశీలిస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని

చర్యలుంటాయా?

- హన్మకొండ బాల రక్షాభవన్‌లో మహిళా ఉద్యోగికి లైంగిక వేధింపులు
- అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు
- విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు
- అక్షరదర్బార్ కథనంతో స్పందించిన ఉన్నతాధికారులు..
- బీఆర్బీలో ఘటనపై విచారణ..

అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండ జిల్లా బాల రక్షా భవన్‌లో మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఘటన ఇటీవల ఆశాఖలో కలకలం రేపింది. అక్షరదర్బార్‌లో రెండు రోజుల కింద ప్రచురితమైన కథనం డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చకు తెరలేపింది. ఈక్రమంలోనే స్పందించిన ఉన్నతాధికారులు నేడు విచారణ జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. స్త్రీ, శిషు సంక్షేమశాఖ పరిధిలో కొనసాగుతున్న బీఆర్బీ లోని ఓ వింగ్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళపై కొంతకాలంగా అందులో పనిచేస్తున్న ఒకరు లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటన వెలుగుచూసింది. వేధింపులు అధికమవడంతో చేసేందేంలేక తోటి ఉద్యో గినులతో కలిసి బాధితురాలు స్థానిక అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. కాగా విషయం బయటకు రాకుండా సదరు అధికారి అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. అంతేగాక.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి బాధితురాలికి మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయినప్పటికీ ఎలాగోలా విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే గురువారం హన్మకొండలోని బాల రక్షా భవన్‌ను సందర్శించిన ఉన్నతాధికారులు జరిగిన ఘటనపై విచారణ జరిపినట్లు తెలిసింది. కాగా సదరు అధికా రిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులు, ఉన్నతాధికారులు జరి పిన విచారణ అధికారులెవరూ ధృవీకరించలేదు.

నర్సంపేట పాత్ ఫైండర్ స్కూల్

ఘనంగా బాలల దినోత్సవం

పరకాల శారదా విద్యాలయంలో

పెద్ద నాగారం జెడ్పీ హైస్కూల్